ఆశాజనకంగా మిర్చిపంట

నల్ల తామర లేక పోవడంతో రైతుల్లో ఆనందం

● ధర ఎలా ఉంటుదో అని ఆందోళన



ఏపుగా పెరిగిన మిర్చి తోట

వాజేడు: రెండేళ్ల మిర్చి సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాల బారిన పడి ఇబ్బందులు పడ్డారు. నల్ల తామర పురుగు రైతులను నిండా ముంచింది. మిర్చి పూత దశకు రాగానే నల్ల తామర పురుగు వచ్చి కాయలు కాయకుండా చేసేది. దాని నివారణ కోసం ఎన్ని రకాల మందులను పిచికారీ చేసినా ఆ పురుగు చావకపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా రాలేదు. పంట సాగు కోసం చేసిన అప్పులు ఇప్పటికి తీరలేదు. గతంలో చేసిన అప్పులు తీర్చడం, కుటుంబాన్ని నెట్టుకురావడం కోసం అష్ట కష్టాలు పడి ఈ సంవత్సరం కూడా మిర్చి పంటలను సాగు చేశారు. వర్షాల మూలంగా కొంత అలస్యం అయినప్పటికీ మిర్చి పంటలు ఏపుగా పెరిగి ఆశాజనకంగా ఉన్నాయి. ఇప్పటికే కొన్ని తోటల్లో మిర్చి కాయలు కాసింది. గతంలో ఉన్నట్లుగా ముడత, పురుగు, దోమల బెడద ఎక్కువగా లేక పోవడంతో రైతులకు కొంత మేర ఖర్చులు తగ్గాయి. ఇప్పటి వరకు నల్ల తామర పురుగు రాక పోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో దిగిబడులు కూడా ఆశాజనకంగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే మిర్చికి ధర ఉంటుందా? లేదా? అనే అనుమానాలు రైతులను వెంటాడుతోంది. ఏసీ గోదాముల్లో మిర్చి నిల్వలు భారీగా ఉన్నాయని ప్రచారం జరుగుతున్న క్రమంలో రైతులను ఈ బెంగ పట్టింది. ధర లేక పోతే రైతులకు ఎంత దిగుబడి వచ్చినా పెట్టు బడులు వస్తాయా రావా అని ఆందోళన చెందుతున్నారు. ధర కూడా ఉండాలని కోరుకుంటున్నారు.

తోటలు బాగున్నాయి..



మిర్చి తోటలు ఈ సంవత్సరం బాగున్నాయి. గత సంవత్సరం నల్లి(నల్ల తామర పురుగు) మూలంగా తీవ్రంగా నష్ట పోయా. నల్లి రాకపోతే దిగుబడి బాగుటుంది. అప్పుల బారిన పడకుండా బయట పడతాం.

– పూనెం పరమేశ్, రైతు

తగ్గిన పచ్చిమిర్చి ధర



బస్తాల్లో నింపిన పచ్చి మిర్చి

వాజేడు: పచ్చి మిర్చి ధర భారీగా తగ్గింది. నవంబర్ చివరి వారంలో కిలో రూ.28లకు కొనుగోలు చేయగా ప్రస్తుతం రూ.15లకే కొనుగోలు చేస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఎంతో కొంత సొమ్ము చేసుకోవాలని పచ్చి మిర్చిని విక్రయిస్తున్నారు. పచ్చి మిర్చిని కోసిన తరువాత తోటలు ఏపుగా పెరిగి ఎక్కువ కాయలు కాసే అవకాశం ఉండటంతో కొందరు రైతులు పచ్చి మిర్చిని విక్రయిస్తున్నారు. పచ్చిమిర్చి ధర పూర్తిగా తగ్గి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి

ములుగు రూరల్: కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొందుతున్న బీజేపీని నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి ప్రజల్లోకి తీసుకెళ్లాలని డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాంనాయక్ ఆధ్యక్షతన మంగళవారం ఎన్నికల సంఘటన్ పర్వ్ 2024 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గత మూడు నెలల కాలంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లక్ష్యం చేరిన జిల్లా నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టీ మోర్చా ప్రధానకార్యదర్శి కొత్త సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీంద్రాచారి, నరేశ్, ఉపాధ్యక్షులు రవీందర్, కృష్ణాకర్‌రావు, స్వరూప, జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, బుచ్చయ్య, శ్రీనివాస్, సత్యం, జనార్దన్, లవన్‌కుమార్, మండల అధ్యక్షుడు గాధం కుమార్, మల్లేశ్, మురళీ, వెంకన్న, సత్యం, జానకిరావు, సతీశ్, హరిబాబు, నవీన్, శివరాం, ప్రవీణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

21న జిల్లా స్థాయి కరాటే ఎంపికలు

ఏటూరునాగారం: కరాటే క్రీడాకారులకు జిల్లా స్థాయి కరాటే పోటీల ఎంపిక ఈనెల 21 జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తులా రవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని కరాటే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు రిజిస్ట్రేషన్ కాపీ, ఆధార్ కార్డు, కరాటే కిట్‌ను తీసుకొని హాజరు కావాలని తెలిపారు.

జీపీ సిబ్బంది అరెస్ట్



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని పోలీసులు మంగళవారం తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని హైదరాబాదులో మంగళవారం సమ్మె చేపట్టనున్న నేపథ్యంలో పోలీసులు వారిని ముందుగా అరెస్టు చేశారు. పోలీసులు ఎన్నిసార్లు అరెస్టు చేసిన తమకు ఉద్యోగ భద్రత కల్పించే అంతవరకు ప్రభుత్వంపై పోరాటాలు చేస్తుంటామని నాయకులు రాజు, మినాహాజ్, వెంకయ్య, లాలయ్య, రమేష్, సత్యనారాయణ లక్ష్మి తదితరులు తెలిపారు.

ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం



మంగపేట: దళితబంధు పథకాన్ని అములు చేయాలని అసెంబ్లీ ముట్టడించేందుకు వెళ్తున్నామనే పేరుతో స్థానిక నాయకులను మంగళవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని దళిత బంధు సంఘం రాష్ట్ర కన్వీనర్ చిట్టిమళ్ల సమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితబంధు పథకంలో లబ్ధిదారులకు మంజూరైన నిధులను వారి అకౌంట్లలో జమచేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం ఇలాంటి అరెస్టులు చేసి దళితుల ఆగ్రహానికి గురికావొద్దని హెచ్చరించారు. నాయకులు నర్సింహారావు, రాము, సూరిబాబు, ఏకాంతం తదితరులు ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి



వెంకటాపురం(కె): ఆదివాసీల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఉయిక శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీల భూ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం రెండవ రోజు ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆదివాసీల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం సాయితో పాటు తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య



దివ్య (ఫైల్)

మంగపేట: పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై టీవీఆర్ సూరి తెలిపిన వివరాల ప్రకారం.. మల్లూరు గ్రామానికి చెందిన పూజారి కిశోర్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన దివ్య(38)కు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కాగా, సోమవారం దివ్యతో భర్త కిశోర్ గొడవపడ్డారు. దీంతో మనస్తాపం చెందిన ఆమె మధ్యాహ్నం ఇంట్లో ఉన్న పురుగుల మంది తాగింది. కుటుంబ సభ్యులు గమనించి ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యం పొందుతూ అదే రోజు రాత్రి 10 గంటలకు మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలి తండ్రి సాయిని మాణిక్యం ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న పాణిని



రాజుపేటలో తరగతులను పరిశీలిస్తున్న పాణిని

జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని

మంగపేట: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. స్నాక్స్ పంపిణీ, భోజన ఏర్పాట్లు, కిచెన్ హాల్, పరిసరాల పరిశుభ్రత, కిరాణా సరుకులు, కూరగాయలు, వంట నిర్వాహకులు పాటిస్తున్న పరిశుభ్రత తీరును పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారంగా ఆహారాన్ని అందించాలని పాఠశాల స్పెషలాఫీసర్ భాగ్య, వంట సిబ్బందికి సూచించారు.

రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల సందర్శన

మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సందర్శించారు. పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణ రిజిస్టర్‌లను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.

బతుకమ్మ ఆడి ఉద్యోగుల నిరసన



బతుకమ్మ ఆడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ములుగు: న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఎనిమిది రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్ఎస్ఏ ఉద్యోగులు బతుకమ్మ ఆడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రత్యేక జీఓ ఇవ్వాలని, లేకుంటే నిరవధిక సమ్మె కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సమ్మె చేస్తున్న సమయంలో స్వయంగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మద్దతు తెలిపి అధికారంలోకి రాగానే డిమాండ్లను నెరవేరుస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేశ్ సమన్వయకర్తలు స్వాతి, అనిత, ప్రవీణ్, విష్ణు, తిరుమల, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేయడం సిగ్గుచేటు



ములుగు: మాట్లాడుతున్న జంపన్న



ఏటూరునాగారం: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

● బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జంపన్న

ములుగు: భూములను కాపాడుకోవడానికి అడ్డుపడిన రైతులను అదుపులోకి తీసుకొని క్రిమినల్స్ లాగా చేతులకు బేడీలు వేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్యా జంపన్ననాయక్, మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహానాయక్, మోహన్, బుల్లెట్ ఓదెలు, గడ్డమీది భాస్కర్, సురేష్, అంకూష్, రాజేందర్‌ముదిరాజ్, నగేష్ గజ్జి, జన్నారపు శ్రీను, మోరె రాజన్న, కవ్వంపల్లి బాబు, పసుల కార్తీక్, అనుముల సురేష్, పూర్ణ, భద్రయ్య, లింగమూర్తి, చొక్కయ్య, వెంకన్న, మహేందర్, నాజర్, పైడి తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: ఫార్మసి కంపెనికి భూములు కావాలని రైతులను వేదింపులకు గురిచేయడం మానుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి అన్నారు. గిరిజన, హరిజన రైతులకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వావిలాల రాంబాబు, బట్టు రమేష్, గండెపల్లి నర్సయ్య, సప్పిడి రాంనర్సయ్య, మందపెల్లి చంద్రం, బూర వెంకన్న, బాబా, పాలకుర్తి విజయ్, దేపాక సమ్మయ్య, దన్నపునేని కిరణ్, ఆబీద్, ముత్తయ్య, దేపాక శ్రీరాం, కిశోర్‌కుమార్, రాజేష్, కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): లగచర్ల రైతుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ.. లగచర్ల భూసేకరణ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. లక్ష్మీనారాయణ, జాగర శాంత మూర్తి, పెనుమత్స మాధూరి, జక్కుల సమ్మయ్య, ముదుంబా శ్రీనివాస్, చిడెం రవికుమార్, కిరణ్ తదితరులు ఉన్నారు.

ఇంటింటా జ్వర సర్వే



మానస్ మేఘనాథ్ తల్లికి సెలైన్ ఎక్కిస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. జగన్నాథపురం గ్రామంలో కొప్పుల మానస్ మేఘనాథ్(3) జ్వరంతో సోమవారం మృతి చెందాడు. దీంతో గ్రామంలో సర్వే నిర్వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా ఆదేశాలను జారీ చేసినట్లు తెలిసింది. దీంతో గ్రామంలో ఇంటింటి సర్వేను నిర్వహించి జ్వర పీడితులకు వైద్యం అందించారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. మానస్ మేఘనాథ్ తల్లి నీరసంగా ఉండటంతో ఆమెకు సెలైన్ ఎక్కించారు. వారి కుటుంబంలో అందరికి పరీక్షలను చేశారు. క్షయ వ్యాధి గ్రస్తులకు మందులను అందించారు. గ్రామంలోని క్లోరినేషన్ చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లారు. వైద్యాధికారి మధుకర్, వెంకటరమణ, కోటిరెడ్డి, శేఖర్, సత్య నాగవేణి, లఖాన్, నాగలక్ష్మి, నాగమణి, అక్కమ్మ ఉన్నారు.

చొక్కాల గ్రామంలో..

వెంకటాపురం(కె): మండల పరిధిలోని చొక్కాల, వీ ఆర్‌కేపురం, రంగరాజాపురం గ్రామాల్లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటో ఎంత మంది కుటుంబ సభ్యులు ఉంటున్నారు, ఎవరైన జ్వరంతో బాధపడుతున్నారా అనే విషయాలను సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్నేహ, పవన్, జ్యోతి, మనోహర్, డీపీఎంఓ సత్యనారాయణ, రవితో పాటు తదితరులు ఉన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్థితప్రజ్ఞ

ములుగు రూరల్: ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ అన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపల్లి, ములుగు పాఠశాలలో కాకతీ కథన భేరి వాల్ పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు అన్నవరం రవికాంత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న కాకతీ కథన భేరి సభను ఉద్యోగ, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రివర్గం యూపీఎస్ విధానంను ఆమోదం తెలిపిందని, ఏప్రిల్ 01 2025నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. ఏకీకృత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులకు సామాజిక భద్రత పథకం కాదని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంకిడి రవి, ఉపాధ్యక్షుడు దిలీప్, వినాయక్, నరేష్, సమ్మయ్య, శ్రీదర్, వీరాస్వామి, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులు

వాజేడు: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలకు మండలం నుంచి 50 మంది క్రీడాకారులు మంగళవారం వెళ్లారు. ఎంపీడీఓ విజయ వారిని వాహనంలో పంపించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారు రాష్ట్ర స్థాయికి ఎంపిక కానున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● డీఎంహెచ్ఓ గోపాల్‌రావు



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ గోపాల్‌రావు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలోని పనులు నాణ్యతగా చేపట్టి ఎన్‌క్వాష్ సర్టిఫికేట్ సాధించాలని డీఎంహెచ్ఓ గోపాల్‌రావు అన్నారు. మండలంలోని మేడారంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్స్ స్కీంకు ఎంపికైన విషయం తెలిసిందే. కేంద్రంలో జరుగుతున్న పనులను డీఎంహెచ్ఓ మంగళవారం పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వైద్యాధికారి రణధీర్, సిబ్బందిని ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా సమకూర్చుకోవాల్సిన మందులను రికార్డులలో నమోదు చేయాలన్నారు. జాతీయ నాణ్యతా ప్రమాణాల ఎన్‌క్వాష్ సర్టిఫికేట్ పొందేందుకు చేయవలసిన పనులను, రికార్డులను సమకూర్చుటకు స్థానిక వైద్యాధికారికి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌కు, సూపర్‌వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు ఆశలకు ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పిల్లల ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డీపీఓ సంజీవరావు, జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ శ్యామ్ కుమార్, సూపర్‌వైజర్ సరస్వతి ఉన్నారు.

మల్లూరులోనే కొనసాగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మంగపేట: మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మొట్లగూడెంను మల్లూరు గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని కోరుతూ.. గ్రామస్తులు ఎంపీడీఓ భద్రుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని 25 గ్రామ పంచాయతీలతో పాటు మరో 05 నూతన పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తమకు తెలిసిందన్నారు. నర్సింహసాగర్ పంచాయతీ పరిధిలోని శనిగకుంటను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి అందులో తమ గ్రామాన్ని విలీనం చేసేందుకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా ప్రభుత్వానికి నివేదిక పంపించారని ఆరోపించారు. ప్రస్తుత మల్లూరుకు తమ గ్రామం కేవలం కిలోమీటరు దూరం మాత్రమే ఉందన్నారు. నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనిగకుంట గ్రామానికి తమ గ్రామానికి సుమారు 06 కిలోమీటర్ల దూరం ఉంటుందన్నారు. గ్రామస్తులు కోరెం నర్సింహులు, ఆరెల్లి దేవేందర్, నాలి కాంతారావు, నర్సింహారావు, సూర్యనారాయణ, మంగయ్య, రాజేస్, మహేష్, విశ్వనాథం పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): పోడు వ్యవసాయం చేసి జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామచంద్రాపురంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, సురేశ్, సారయ్య, సోడి రాజు, మడకం దేవి, కుంజా జానకి ఉన్నారు.